క్లుప్తంగా

ప్రతిఒక్కరూ భక్తిభావంతో మెలగాలి



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

గుండాల : ప్రతిఒక్కరూ భక్తిభావంతో మెలగాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మోత్కూరు మార్కెట్ చైర్మన్ విమలవెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, నాయకులు ద్యాప కృష్ణారెడ్డి, రాంరెడ్డి, ఉప్పలయ్య, రవికుమార్, కుమార్, ఆంజనేయులు, శ్రీనివాస్, ఉపేందర్, రమేష్, వెంకటయ్య, సోమన్న, శ్రీనివాస్ శర్మ, రమేష్, శర్మ, అనిల్ శర్మ, దేవనబోయిన అయిలయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరసన దీక్ష

చౌటుప్పల్ : ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంత వరకు ఉద్యోగ నియామకాలు చేపట్టవద్దని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చేపట్టిన నిరసన దీక్ష ఆదివారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, నాయకులు కట్టెల లింగస్వామి, బొడ్డు శ్రావణ్, ఎర్ర శంకర్, గౌతమ్, లింగస్వామి, ఉబ్బు వెంకటయ్య, బోయ దేవేందర్, ఊదరి నర్సింహ, బక్క శ్రీనాథ్, ఊదరి వెంకటేష్, దొనకొండ కృష్ణ, గణేష్, వంశీ పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి

గుండాల : నవాబుపేట రిజర్వాయర్ నుంచి గుండాల మండలానికి గోదావరి జలాలు అందించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తలపెట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మహ్మద్ ఖలీల్ కోరారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నవాబుపేట రిజర్వాయర్‌తో గుండాల మండలానికి సాగునీరు అందించడంలో పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. మండలంలో రైతులు సాగు చేసిన పంటలు ఎండి పోతుంటే నాయకులకు చీమ కుట్టినట్లు లేదన్నారు.

ఆర్థికసాయం అందజేత



రాజాపేట : ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

రాజాపేట : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1989–90 బ్యాచ్ పూర్వ విద్యార్థి వెంకటలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతోంది. ఆదివారం ఆ బ్యాచ్ పూర్వ విద్యార్థులు వెంకటలక్ష్మిని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 50 వేల ఆర్థికసాయం అందజేశారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు గ్రామానికి చెందిన 2023–24 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన లింగాల నవీన్ ఇటీవల మృతి చెందాడు. ఆదివారం అతడి స్నేహితులు రూ. 50వేల ఆర్థికసాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు.

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నోముల లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందింది. మృతురాలి కుటుంబాన్ని ఆదిజాంబవ మహాసేన సభ్యులు పరామర్శించి రూ.12వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, చిరంజీవి, చిప్పలపల్లి రవిందర్, నోముల నారాయణ, సుదర్శన్, ముత్యాల శివ, నోముల విష్ణు, నోముల నరసింహ, మురళి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న జెల్లెల పెంటయ్య

రామన్నపేట : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య, పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించిన ఒకరోజు నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నీల అయిలయ్య, మేడి గణేష్, గుండాల ప్రసాద్, గంటిపాక శివ, గట్టు నర్సింహ, గోపయ్య, గుండాల అనిల్, గాదె రాజ్‌కుమార్, కంబాలపల్లి మత్స్యగిరి, గాదె పరమేష్, శ్రీశైలం, ఉదయ్‌కుమార్, మహేష్, నాగరాజు, జ్యోతీబసు, శివ తదితరులు పాల్గొన్నారు.

ఫీడర్ చానల్‌ను నిర్మించాలి

ధర్మారెడ్డిపల్లి కాలువ నుంచి కొమ్మాయిగూడెం చెరువు వరకు ఫీడర్ చానల్‌ను నిర్మించాలని సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం కొమ్మాయిగూడెం గ్రామ సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో నాగయ్య, ఎ.రవిందర్, ఎ. నర్సింహ, సత్తయ్య, మల్లేశం, శ్రీను, శేఖర్, ప్రశాంత్, నాగరాజు, శివకుమార్, ఉత్తేజ్, నర్సింహ, లింగయ్య పాల్గొన్నారు.

సంత డబ్బులు పక్కదారి!

- ఆత్మకూర్(ఎం) సంతలో అక్రమాలు
- పన్ను వసూలు చేసి రశీదులు ఇవ్వని సిబ్బంది
- పంచాయతీ ఆదాయానికి గండి

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే సంతలో వసూలు చేసిన పన్ను డబ్బులు పక్కదారి పడుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. రశీదులు ఇవ్వకుండానే పంచాయతీ సిబ్బంది సంతలో డబ్బులు వసూలు చేస్తుండడంతో పంచాయతీ ఆదాయానికి గండిపడుతోందని పలువురు వాపోతున్నారు. ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో 2002 నుంచి సంత జరుగుతోంది. ప్రతి ఏడాది సంతకు వేలం పాట నిర్వహించే వారు. వేలం పాట ద్వారా పంచాయతీకి రూ. 5లక్షల వరకు ఆదాయంగా సమకూరేది. అయితే కరోనా సమయంలో రెండేళ్ల పాటు సంత వేలం పాట నిర్వహించ లేదు. 2024లో తిరిగి వేలం పాట నిర్వహించగా పంచాయతీకి అనుకున్న ఆదాయం రాకపోవడంతో వేలం పాటను రద్దు



పశువుల సంత

చేశారు. దీంతో 2024 ఏప్రిల్ నుంచి సంతలో పన్నును పంచాయతీ సిబ్బందే వసూలు చేస్తున్నారు. అయితే వసూలు చేసిన పన్నుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ పన్ను వసూలు చేసుకుని రశీదు ఇవ్వకుండా జేబులు నింపుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పశువుల సంతలో వేల రూపాయల పన్ను వసూలవుతున్నా వందల రూపాయలు వసూలవుతున్నట్లు చూపించి పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పశువుల సంతలో భారీగా అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని బహిరంగంగానే చర్చించుకుంటున్న ఎవరూ పట్టించుకోవడం లేదని.. పశువుల సంతలో పన్ను ఎంత వసూలవుతోంది? ప్రభుత్వ ఖజానాకు ఎంత జమచేస్తున్నారు? అనే విషయాలను విచారించే నాథుడు లేరని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు చొరవతీసుకుని సంతపై ప్రత్యేక దృష్టిసారించి కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని, సంత నుంచి వచ్చే ఆదాయం పక్కదారి పట్టకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యల సంత

ప్రతి సోమవారం చిరు వ్యాపారుల నుంచి రూ. 30లు, మేకలు, గొర్రెలు కొనుగోలు చేసే వారి నుంచి రూ. 50లు వసూలు చేస్తున్నారు. కానీ సంతలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని పలువురు వాపోతున్నారు. సంత ఆవరణలో మంచినీటి సౌకర్యం కూడా లేదు. వీధి దీపాలు వెలగడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి రసీదు ఇవ్వకున్నా డబ్బులు ఇస్తున్నామని కనీసం సంతలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

రూ. 30లు ఇస్తున్నాం



సంతలో ప్రతి సోమవారం కూరగాయల దుకాణం నిర్వహిస్తుంటాను. గ్రామ పంచాయతీ సిబ్బందికి రూ. 30లు ఇస్తాను. రశీదు ఇవ్వమంటే ఇవ్వరు. రసీదు ఇవ్వకున్నా పర్వాలేదు. సంతలో కనీస వసతులను కల్పిస్తే సంతోషిస్తాం.

– నర్సమ్మ, కూరగాయల వ్యాపారి, ఆత్మకూరు(ఎం)

పట్టించుకోవడం లేదు



సంతలో ఎటువంటి వసతులు లేవు. గ్రామ పంచాయతీ సిబ్బంది డబ్బులు వసూలు చేసుకుని వెళ్లి పోతారు. రశీదు ఇవ్వమని అడిగినా ఇవ్వరు. సంతలో కనీసం నీటి సౌకర్యం లేదు. లైట్లు వేయమంటే వేయరు.

– వరలక్ష్మి, కూరగాయల వ్యాపారి, జీడీకల్

రశీదు ఇవ్వాలి



గ్రామ పంచాయతీ కార్యాలయానికి అనుకున్న మేరలో వేలం రాకపోవడంతో వేలం పాటను రద్దు చేశాం. అప్పటి నుంచి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సంతను నిర్వహిస్తున్నాం. సంతలో చిరు వ్యాపారుల నుంచి వసూలు చేసిన డబ్బులకు తప్పకుండా రశీదు ఇవ్వాల్సిందే. పంచాయతీ ఖాతాలో జమ చేయాల్సిందే. డబ్బులు వసూలు చేసి రశీదు ఇవ్వని సిబ్బందిపై చర్య తీసుకుంటాం.

– రాములు నాయక్, ఎంపీడీఓ, ఆత్మకూరు(ఎం)

కనీస వేతనం రూ.44వేలు చెల్లించాలి

భువనగిరి : నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్‌కు కనీస వేతనం రూ. 44వేలు చెల్లించి..ఉద్యోగ భద్రత కల్పించాలని ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో జరిగిన మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కనీస వేతనం చెల్లించకుండా పనిభారాన్ని పెంచడం జరుగుతుందన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఇస్తున్న మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కనీస వేతనం చెల్లించాలన్నారు. అనంతరం యూనియన్ జిల్లా నూతన కమిటీని



మాట్లాడుతున్న రామ రాజేష్ ఖన్నా

ఎన్నుకున్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్, విజయ, చైతన్య, లావణ్య, అనుష, అన్నపూర్ణ,జ్యోతి, రాములు, శోభన్‌బాబు, సుధాకర్ పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఈదమ్మ అమ్మవారి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విగ్రహాల ఊరేగింపు అనంతరం జల, ధాన్య, ఫల, పుష్ప, శయ్యాదివాస పూజలు నిర్వహించి యంత్ర స్థాపన చేశారు. తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో ఆలయ చైర్మన్ వరికుప్పల బాబురావు, పెద్దలు శంకరయ్య, సత్తయ్య, శ్రీశైల, గోవర్ధన్, మల్లేష్, విజయ్, శ్రీనివాస్, కాశీరాం, ఎల్లప్ప, రవి, భాస్కర్, వెంకటేష్ పాల్గొన్నారు.

సాయికృష్ణారెడ్డికి సన్మానం

మోత్కూరు: గ్రూపు–2 ఫలితాల్లో స్టేట్ 11వ ర్యాంక్ సాధించిన మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన గుర్రం సాయి కృష్ణారెడ్డిని అతడితల్లిదండ్రులు మోహన్‌రెడ్డి, స్వరాజ్యంలను ఆదివారం ప్రముఖ వ్యాపారవేత్త ఎగమాటి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ముప్ప వెంకట్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ముప్ప తిరుమల్‌రెడ్డి, నర్సింహ, సోమయ్య, మెట్టు మంగేష్, కరుణాకర్‌రెడ్డి, రామనర్సింహ్మారెడ్డి, సత్యనారాయణ, గడ్డమీది రమేష్, సోమ వెంకన్న సోమిరెడ్డి, శేఖర్, శ్రీను పాల్గొన్నారు.



సన్మానిస్తున్న నాయకులు

ప్రజా సమస్యల పరిష్కారానికే పోరుబాట



భువనగిరి : నిరసన తెలుపుతున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

బొమ్మలరామారం : ప్రజా సమస్యల పరిష్కారానికే పోరుబాట నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, కుమార్, యాదగిరి, మధుసూదన్ రెడ్డి, నర్సింహ, లక్ష్మయ్య, పున్నమ్మ, రమేష్ పాల్గొన్నారు.

గోదావరి జలాలను అందించాలి

భువనగిరి : గోదావరి జలాలను అందించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. మండలంలోని అనాజీపురం గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న కాల్వను పూడ్చివేసి పైపులైన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అర్హత కలిగిన వారికి రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, మాజీ మండల కార్యదర్శి బోల్లేపల్లి కుమార్, నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, అబ్దుల్లాపురం వెంకటేశం,కృష్ణ, స్వామి, జమ్మయ్య, పాండు, బాలనర్సింమ్మ, క్రాంతి, నాగయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామంలో సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గౌస్‌కొండ తండా నుంచి శివారెడ్డిగూడెం వరకు అసంపూర్తిగా వదిలేసిన రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. నత్తనడకన సాగుతున్న శివారెడ్డిగూడెం చిన్నేరుపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యుడు మంచాల మధు, మండల కమిటీ సభ్యుడు నోముల కృష్ణారెడ్డి, గ్రామశాఖ కార్యదర్శి వారాల మల్లారెడ్డి, నాయకులు వెంకటేశ్, వీరారెడ్డి, లక్ష్మినర్సింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మీ నారాయణస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు ఆదివారం నిర్వహించిన రథోత్సవంతో ముగిశాయి. పూలతో అలంకరించిన రథంలో స్వామి వారిని ప్రతిష్ఠించి డప్పువాయిద్యాలు, మహిళల కోలాటాలతో పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం హోమం, బలిహరణం, పూర్ణాహుతి, ధ్వజపట ఉద్వాసన, చక్రవరి సేవ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశం, పాక మల్లేశం, భారత లవకుమార్, సామ మధుసూధన్‌రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, అర్బన్‌బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, మర్రి నర్సింహారెడ్డి, పక్కీరు నర్సిరెడ్డి, దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంకం వినోద్, ధర్మకర్తలు మోటె మహేశ్, చేరాల సుధీర్‌కుమార్, మురళి, కూరపాటి బాబు, నాగయ్య, సుభాష్‌గౌడ్, ముత్యాలు, రాములు, బాలాజీ, కావ్య, బాలకృష్ణ, ముత్యాలు, వెంకటేశం, శివకుమార్, జింకల కుమార్, శ్రీను, చెర్కు శ్రీకాంత్, సత్యనాయణ, చేరాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం

మోత్కూరు : ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని కరాటే గ్రాండ్ మాస్టర్ పి.బాలరాజు, సీనియర్ మాస్టర్ అన్నెపు వెంకట్, పాఠశాల డైరెక్టర్ బి.రవీందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆవరణలో స్టాండర్డ్ షిటూరియో ఇంటర్నేషనల్ కరాటే డు ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. పి.మచ్చేందర్, పి. నిఖిల్, బ్లాక్ బెల్ట్ సెకండ్ డాన్, ఎం.మనుతేజ్ బ్రౌన్ బెల్టు, ఎ.రాకేష్, ఈ.అఖిల్ తేజ్ బ్లూ బెల్ట్, ఆర్.సాన్విత, కె.రామ్‌చరణ్, సి.హెచ్.హరికృష్ణ గ్రీన్ బెల్టులు, జి.వెంకటేష్, బి.శాంతి, ఎస్.రోహిత్, ఆరంజ్, ఎల్లో బెల్టులు సాధించారు.

సత్యపదానంద ప్రభూజీకి నివాళి



నివాళులర్పిస్తున్న భక్తులు

బొమ్మలరామారం : మండలంలోని పెద్దపర్వతాపూర్ గ్రామంలో గల శ్రీ సాయిధామం ఆశ్రమ వ్యవస్థాపకుడు సత్యపదానంద ప్రభూజీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి ఆశ్రమ పీఠాధిపతి రామానంద ప్రభూజీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్లు, వస్త్రాలను పంపిణీ చేశారు.

కేటీఆర్, జగదీశ్ రెడ్డిల దిష్టిబొమ్మలు దహనం

భువనగిరిటౌన్ : అసెంబ్లీ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి దిష్టి బొమ్మను ఆదివారం కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రమోద్‌కుమార్, నాయకులు బర్రె జహంగీర్, పిట్టల బాలరాజ్, బర్రె నరేష్, సామల రవీందర్, నాగారం శంకర్ ఉన్నారు.

వలిగొండ : అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తి రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, కేటీఆర్ దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూతి రమేష్, పలుసం సతీష్, బద్దం సంజీవ రెడ్డి, గరిసె రవి, కంకల కిష్టయ్య, చిలుగూరి సత్తిరెడ్డి, బత్తిని సహదేవ, కొండూరు భాస్కర్, కాసుల వెంకన్న, కొండూరు సాయి, బుగ్గ ఉదయ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రులు కేటీఆర్, గుంటకండ్ల జగదీశ్ రెడ్డిల దిష్టిబొమ్మను ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, పట్టణ అధ్యక్షుడు సుర్వి నర్సింహా గౌడ్, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, ఉబ్బు వెంకటయ్య, మొగుదాల రమేష్, బొంగు జంగయ్య, బొబ్బిళ్ల మురళి, డిల్లీ చంద్రకళ, ఊదరి నర్సింహ, బొడిగె బాలకృష్ణ, కొరగోని లింగస్వామి, ఆవుల ఏసు, బక్క శ్రీనాథ్, బండమీది వెంటేష్, ఎర్రగోని లింగస్వామి, రావుల స్వామి, పాక చిరంజీవి, శ్రీకాంత్, ముప్ప జంగారెడ్డి, చెరుకు లింగస్వామి, రాము, తొర్పునూరి శ్రీకాంత్, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

గుండాల : అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఉపాధ్యక్షుడు ద్యాప కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చై ర్మన్ లింగాల భిక్షం గౌడ్, మండల అధ్యక్షుడు రాంరెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్‌రెడ్డి, డైరెక్టర్ కుమార్, ఆంజనేయులు, యాదగిరి, శ్రీనివాస్, రాజు, ఉపేందర్, మోషా, నగేష్, రవికుమార్ పాల్గొన్నారు.



చౌటుప్పల్ : కేటీఆర్, జగదీశ్‌రెడ్డిల దిష్టిబొమ్మలు దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మోటకొండూర్: అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగాపురం మల్లేష్ ఆధ్వర్యం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొంతం మోహన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుణి రఘునాథరాజు, భూమండ్ల శ్రీనివాస్, చందు, బుగ్గ మహేష్, బొట్ల కవిత, నూనుముంతల సంతోష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : అసెంబ్లీ స్పీకర్ పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్ రెడ్డిల దిష్టిబొమ్మలను ఆదివారం దహనం పట్టణంలోని నేతాజీ చౌరస్తాలో దహనం చేశారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు పాక మల్లేశ్, భారత లవకుమార్, జిల్లా నాయకులు తడక వెంకటేశం, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహా రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుక్క దానయ్య, తోట శ్రీనివాస్, కాసుల అంజయ్య, పక్కీరు నర్సిరెడ్డి, ఈదయ్య, భూపాల్‌రెడ్డి, శ్రీశైలం, ఆనంద్, గ్యార సందీప్, గునిగంటి వెంకటేశ్, సుధీర్, కుక్క కుమార్, జయసూర్య, మెరుగు శశికళ, చేగూరి ప్రభాకర్, సీత సుధాకర్, జక్కల శంకర్, మహేందర్, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్వర్, పెరుమాండ్ల దానయ్య, మహేశ్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో..

రాజాపేట : అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నెమిల మహేందర్ గౌడ్, కిసాన్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్‌నాయక్, నెమిల కేదారి, రంగ నవీన్ గౌడ్, వెంకటేష్, నవీన్, పాండరి, శ్రీను పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలి

ఆత్మకూరు(ఎం): అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రులు కేటీఆర్, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిలు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో మెయిన్ రోడ్డుపై నిరసన తెలిపి కేటీఆర్, జగదీశ్‌రెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి, దొంతరబోయిన నవ్య, నాగం లక్ష్మారెడ్డి, కానుకుంట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: శాసన సభ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌పై ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, కొన్‌రెడ్డి నరసింహ, జక్కిడి చంద్రారెడ్డి, చిలుకూరి శ్రీనివాస్, సుదర్శన్, గోపాల్, నాగరాజు, శ్రావణ్, బాలు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

భువనగిరి : పట్టణంలోని జాగృతి డిగ్రీ కళాశాలలో 2012–15 బ్యాచ్ డిగ్రీ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి సూర్యనారాయణరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మణిపాల్‌రెడ్డి, అధ్యాపకులు నరేష్, సుభాష్, కృష్ణయ్య, నరసింహ, జ్యోతి పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలోని ఆల్ఫా హైస్కూల్‌కు చెందిన 2010–11 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జున్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని బ్రాహ్మణపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 2003–04 బ్యాచ్ 7వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.రామ్‌దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు, శ్యామ్‌సుందర్,



భువనగిరి : ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు

సుధాకర్, చంద్రయ్య, యాదగిరి, విద్యార్థులు, ఉదయ్, నరేష్, సుమలత, రజిత పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణకేంద్రంలోని సంతోష్ విద్యానికేతన్ హైస్కూల్‌కు చెందిన 2009–10 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగభూషణం, యాదగిరి, బ్రహ్మచారి, శ్రీధర్, మోహన్, బాలరాజు, దయాకర్, నవీన్, భిక్షపతి, పూర్వ విద్యార్థులు ఆడెపు అరవింద్, జోర్రిగల శివ, వారాల వాసుదేవ్, కిరణ్, ప్రవీన్, రమేష్, గూడురు ప్రవీణ్, నవీన్, ప్రశాంత్, రఘు, భానుప్రకాశ్ పాల్గొన్నారు.



గుండాల : బ్రాహ్మణపల్లిలో



రామన్నపేట : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



భూదాన్‌పోచంపల్లిలో..

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

వలిగొండ : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాసనసభలో రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ అఫ్రోజ్, పబ్బు స్వామీ, కొండూరు వెంకన్న పోలేపాక సత్యనారాయణ, పలుసం రాజు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

భువనగిరి: స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేయాలని కోరుతూ ఆదివారం వికలాంగుల జాతీయ హక్కుల వేదిక ఆధ్వర్యంలో మండలంలోని అనాజీపురం గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొల్లేపల్లిస్వామి, తోటకూరి లలిత, పద్మ, వెంకటేష్,జమ్మయ్య, రాజు, నాగయ్య,వెంకటస్వామి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి

యాదగిరిగుట్ట రూరల్: ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలన్నారు.